# హాస్య గుళిక

మొన్న మా స్నేహితుడు గౌరీ శంకర్ తో మాట్లాడుతున్నప్పుడు చిన్నప్పుడు చదువుకున్న గురుజాడ అప్పారావు గారి ఒక కథ గుర్తుకు వచ్చింది.

అనగనగా ఒక ఊళ్ళో ఒక ముసల్మాను ఉండేవాడు. అతను చాలా హాస్య చతురుడు, అందరినీ పొట్ట పగిలేలా నవ్విస్తూ ఉండేవాడు అన్న మాట. ముసలి వాడు అయిపోయి ఇక చావుకు దగ్గరగా ఉండగా , తన కుమారులను పిలిచి "ఒరే అబ్బాయిలూ నా మంచాన్ని గోడకి దగ్గరగా లాగండి" అని అడిగి , తన కాళ్ళు రెండూ బార జాపి గోడ మీద పెట్టి పడుకున్నాడు. తర్వాత కొద్ది సేపటికి చనిపోయాడు.

చనిపోయాక శవం ఎలాంటి స్థితిలో ఉంది అనుకుంటున్నారా ? ఇలా అన్న మాట



ఇక ఆ కట్టెల్లాగా బిఱ్ఱబిగుసుకుపోయిన కాళ్ళు రెండూ బార జాపి ఉన్న శవం , సమాధి చేస్తున్నప్పుడు కాళ్ళు ఎంతకీ వొంగేవి కావు, ఎంత శరీరాన్ని లొంగదీసుకుందాము అని ప్రయత్నించినా ఠక్కున మళ్ళీ కూర్చున్నట్టు యధాస్థితికి వచ్చేసేది. ఏతాములాగా కిందకి , మీదకి ఊగులాడుతూ ఉండటం తప్ప సమాధి చెయ్యటానికి లొంగకుండా పోయింది.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

అప్పుడు అతని బంధువులు "ఈ మనిషి బతికి ఉన్నప్పుడు మనలని నవ్వించాడు, చనిపోయి కూడా మనల్ని నవ్విస్తున్నాడు" అని మనసారా నవ్వుకుని చక్కా ఇంటికి పోయారు.

అది అర్రా పిల్లలూ , మరి అప్పారావుగారి ఈ కథలో నీతి ఏమిటి ?

**మనము ఎప్పుడూ సంతోషంగా హాయిగా నవ్వుతూ ,
అందరినీ నవ్విస్తూ ఉండాలి అన్న మాట.**

Keywords: musalmanu, gurujaDa appArao gAri hAsya kathalu, gurajADa appA rao hAsya guLikalu, shavam, savam, Etaamu, EtAmu



PDF created with pdfFactory trial version www.pdffactory.com